మరో ప్రజా సంకల్పం

Maro Praja Sankalpam • Main Edition

డ్రగ్స్ అడ్డా ఏపీ!

అరెస్టులతోనే సమస్య పరిష్కారమా?

రాష్ట్రంలో మత్తు పదార్థాల నియంత్రణ కోసం పోలీసులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. గంజాయి స్వాధీనం చేసుకుంటున్నారు. నిందితులను అరెస్టు చేస్తున్నారు. స్వాధీనం చేసుకున్న మత్తు పదార్థాలను ధ్వంసం చేస్తున్నారు. ఈ చర్యలను గుర్తించాల్సిందే. కానీ పట్టివేతల సంఖ్య ఒక్కటే నియంత్రణకు కొలమానం కాదు. గంజాయి సరఫరా వ్యవస్థలో ప్రధాన సూత్రధారులు ఎంతమంది అరెస్టయ్యారు? ఎన్ని కేసుల్లో నేర నిర్ధారణ జరిగింది? అక్రమ రవాణాదారుల ఆస్తులు ఎంతమేర జప్తు చేశారు? ఇతర రాష్ట్రాల పోలీసులతో కలిసి ఎన్ని నెట్‌వర్క్‌లను ఛేదించారు? మళ్లీ మళ్లీ నేరాలకు పాల్పడుతున్నవారిని అడ్డుకునేందుకు ఏం చేస్తున్నారు? విద్యాసంస్థల్లో డ్రగ్స్ నిరోధక కార్యక్రమాల ఫలితాలేమిటి? ఈ ప్రశ్నలకు సమాధానంగా రాష్ట్రప్రభుత్వం జిల్లా వారీగా గంజాయి, కొకైన్, ఇతర మత్తు పదార్థాల కేసులు, స్వాధీనం చేసుకున్న పరిమాణం, అరెస్టులు, నేర నిర్ధారణలు, అక్రమ ఆస్తుల జప్త వివరాలతో నివేదిక విడుదల చేయాలి. గత సంవత్సరాలతో పోల్చిన గణాంకాలు కూడా అందుబాటులో ఉంచాలి.

హామీలకు.. ఫలితాలకు లెక్క చెప్పాలి!

ఎన్నికల ముందు గంజాయి నిర్మూలనపై చంద్రబాబు చేసిన ప్రకటనలను ఇప్పుడు ప్రజలు గుర్తుచేసుకుంటున్నారు. 2024 జూన్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి 2026 అక్టోబర్ నాటికి దాదాపు 28 నెలలు గడిచాయి. ఈ కాలంలో ప్రభుత్వం చేపట్టిన చర్యలు, వాటి ఫలితాలు ఏంటి? గత ప్రభుత్వ హయాంలో గంజాయి సమస్యను ప్రస్తావించిన అధికార పక్షం, ఇప్పుడు తన పాలనలో వెలుగుచూస్తున్న ఘటనలపైనా అదే స్థాయిలో స్పందించాలనే డిమాండ్లు వస్తున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు, హోంమంత్రి అనిత, పోలీసు ఉన్నతాధికారులు జిల్లాలవారీగా డ్రగ్స్ నియంత్రణ ఫలితాలను వెల్లడించాలి. ప్రధాన సరఫరాదారులపై తీసుకున్న చర్యలు, అంతర్రాష్ట్ర ముఠాలపై నమోదైన కేసుల పురోగతి, యువతకు అందిస్తున్న అవగాహన, పునరావాస కార్యక్రమాల వివరాలు ప్రజలకు తెలియాలి.

మత్తుకు అడ్డుకట్ట ఎప్పుడు?

విశాఖలో కొకైన్.. అనకాపల్లిలో రూ.3 కోట్ల గంజాయి.. విజయవాడలో డ్రగ్స్ సరఫరా కేసు.. జాతీయ రహదారిపై రూ.8.98 కోట్ల విదేశీ బంగారం.. ఇవన్నీ వేర్వేరు ఘటనలే అయినప్పటికీ అక్రమ రవాణా నిరోధక వ్యవస్థలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరాన్ని స్పష్టం చేస్తున్నాయి. యువత భవిష్యత్తును కాపాడటం, మహిళలకు భద్రత కల్పించడం, అక్రమ రవాణా ముఠాలను ఛేదించడం ప్రభుత్వాల ప్రాథమిక బాధ్యత. ప్రకటనలతో పాటు గణాంకాలు, దర్యాప్తుల పురోగతి, నేర నిర్ధారణల రూపంలో ఫలితాలు కనిపించాలి. మత్తు ముఠాలకు రాష్ట్రంలో చోటులేదనే భరోసా మాటల్లో కాదు.. ఆచరణలో కనిపించాలి.

విశాఖలో డ్రగ్స్ విక్రయం
50 గ్రాముల ఎండీఎంఏ, హోష్ ఆయిల్, గంజాయి స్వాధీనం

గంజా.. పంజా!

రూ. 1.34 కోట్ల విలువైన లిక్విడ్ గంజాయి పట్టివేత

పెదగంట్యాడలో ఎండీఎంఏ కలకలం

రూ.3 కోట్ల విలువైన గంజాయి పట్టివేత

రెచ్చిపోయిన గంజాయి ముఠా

జడలు విప్పి.. డేగ కన్ను కప్పి..

రూ.75 లక్షల లిక్విడ్ గంజాయి పట్టివేత

విశాఖలో జబర్దస్త్ రేవ్..
మద్యం మత్తులో టీడీపీ నేతల కుమ్మలాట

బైక్‌పై ఒడిశా టు కంకిపాడు..

రాష్ట్రమంతా గంజాయి ఊడలు..
కుప్పంలో గుప్పు!

ఖాకీ వనంలో 'గంజాయి'!

38 కిలోల గంజాయి పట్టివేత
ముగ్గురి అరెస్టు

టీడీపీ నేత కారులోనే!

పోలీసుల కారులో గంజాయి, మద్యం